## వైదిక వచనాలయంలో అన్న ప్రసాదం



కార్యక్రమంలో పాల్గొన్న వస్త్రాల వ్యాపారి గోపాల్ దాస్ అగర్వాల్,ఫంకజ్ అగర్వాల్ తదితరులు

చార్మినార్,ఆగష్టు 13 ప్రభాతవార్త : అధిక మాసం సందర్బంగా ఘాన్సీ బజార్‌లోని వైదిక వచనాలయంలో ఆది వారం అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది.బేగంబజార్, మూసా బౌలి, ఘాన్సీ బజార్,కోకరివాడి,షక్కర్‌కోట,ఝూలా,ఆన ద్‌గల్లీ, చార్‌మహల్,పెట్లాబూర్జుతో పాటు పలు ప్రాంతా లకు చెందిన బ్రాహ్మణులు ఈ అన్న ప్రసాదం కార్యక్ర మంలో పాల్గొన్నారు. బ్రాహ్మణులకు డబ్బులు, ఇతర వస్తువులను అంద జేశారు. వస్త్రాల వ్యాపారులు గోపాల్ దాస్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్,ప్రియాంక అగర్వాల్,స్నేహ అగర్వాల్‌లు పాల్గొన్నారు.

## గద్దర్‌కు నివాళ్లు



తుకారాంగేట్ చౌరస్తాలో యుద్ధ నౌక గద్దర్‌కు నివాళులర్పిస్తున్న ఆదం విజయ్ కుమార్, కూరగాయల రాజు తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ ఆట,పాటలతో గద్దర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ కార్పొరేటర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదం విజయ్ కుమార్ తెలిపారు. తుకారాంగేట్ లాలాగూడ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన కూరగాయల రాజు ఆధ్వర్యంలో తుకారాంగేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రజా గాయకుడు గద్దర్,సాయిచందల సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కూరగాయల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : లాస్య నందిత



కార్ఖాన అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న లాస్య నందిత

కంటోన్మెంట్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు, మాజీ కార్పొరేటర్ లాస్య నందిత, నివేదితలు తెలిపారు. శ్రావణ మాస బోనాల మహోత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 5,3 వార్డుల లోని వివిధ ప్రాంతాల్లోని పలు అమ్మవారి దేవాల యాల్లో నిర్వహించిన బోనాల వేడుకలకు వారు పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయి న్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్లు దేవులపల్లి శ్రీను, భాస్కర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయ కులు పనస సంతోష్, సదానంద్‌గౌడ్, నిత్యానంద్, వాజీద్ పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో హార్ ఘర్ తిరంగా



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాటేదాన్ పోస్టాఫీస్ ఉద్యోగులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగష్టు 13 ప్రభాతవార్త : భారత దేశ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాన మంత్రి నరే ంద్ర మోదీ పిలువు మేరకు ఈ నెల 14వ తేదీ సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో దాదాపు వెయ్యి ఇళ్లకు జాతీయ జెండాలను అంద జేయనున్నామని తెలియజే శారు. ప్రతీ ఒక్కరూ జాతీయ పతాకాన్ని తప్పకుండ ఎగురు వేయాలని ఆయన కోరారు.కాగా కాటేదన్ తపాలా శాఖ కార్యా లయం ఉద్యోగులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి జాతీ య పతాకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ ఎస్ఒ పి.బుచ్చన్న,పోస్ట్ మాస్టర్ టి.శివకుమార్,పోస్ట్ మ్యాన్ జె.జాబిల్లి,ఎ.ప్రత్యూష,ఆర్ శివ,గణేష్,రమేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## 16 నుంచి రెండవ ఎఎన్ఎంలు నిరవధికంగా సమ్మె

సైఫాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లోని పిహెచ్‌సి, యుపిఎస్‌సి, ఆర్‌బిఎస్‌కేలలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలందరిని బేషరుతుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధికంగా సమ్మె నిర్వహిస్తారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా హెచ్చరించారు. గత సంత్సర కాలంగా రెండవ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా నోటిఫికేషన్‌ను జారీ చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రెండవ ఎఎన్ఎంలకు కేవలం అంతరంగిక పరీక్షలు నిర్వహించి రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాట ప్రసాద్, నాయకులు తోట రామాంజనేయులు, ఎం. రాంమోహన్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### మణిపూర్ హత్యాకాండ, దళితులపై అత్యాచారాలకు

## నిరసనగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బహిష్కరణ

**దళిత బహుజన పార్టీ పిలుపు**



మీడియాతో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: మణిపూర్ హత్యాకాండ, దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న హత్యాచారాలకు నిరసనగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తున్నామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎడిఎస్ఎఫ్ జాతీయ ఫ్రంట్ కన్వీనర్ వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత జాతులపైన ప్రతి రోజు దాడులు, హత్యలు జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వంగాని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కెసిఆర్, జగన్‌రెడ్డి స్పందించకుండా దళితుల పట్ల కుల వివక్షతతో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. అన్ని రంగాలలో దళితులకు అన్యాయమే జరుగుతుందన్నారు. అసలు దళితులకు స్వాతంత్ర్యమే రాలేదని ఆగస్టు 15 అనే రోజు దోపిడీ కులాల వాళ్ళదేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్

**నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ప్రసన్న రామ్మూర్తి**

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్ అని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ప్రసన్న రామ్మూర్తి అన్నారు. ఆదివారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ జయంతి కార్యక్రమం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది పాలపంచుకున్నారని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్టూరు పద్మజ, గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కోసం ఈ క్రింది ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని హిమాయత్ నగర్ ఏఈ పి.శ్రీనివాస్ తెలిపారు. 11.కేవీ హైదర్షాకోట్ పీడర్ 33/11కేవీ గంధంగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం 2.గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, డైమండ్‌వ్యాలీ, ప్రశాంత్‌నగర్, బృందావన్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీహిల్స్, పావని హార్మోని, పావని పెటల్స్, తిరుమల గార్డెన్, బండ్లగూడ గ్రామం, 33/11కేవీ స్నేహితాహిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీ, స్పెషల్ బ్లాక్, కీర్తి, రిచ్‌మండ్ విల్లాస్, విద్యానగర్, వీకర్ సెక్షన్ కాలనీ, హైదర్షాకోట్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2.గంటల నుంచి సాయంత్రం 6.గంటల వరకు కరెంటు కోతను విధిస్తున్నామని, ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా మాకు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

## హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలి

**ఏకం సనాతన్ భారత్ దళ్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ**



ఫొటోరైటప్: సమావేశంలో మాట్లాడుతున్న ఏకం సనాతన్ భారత్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ

ధర్నాచౌక్, ఆగస్టు 13, ప్రభాతవార్త: హిందూ సంస్కృతి, సాంప్రదాయాల ను పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏకం సనాతన్ భారత్ దళ్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ మందిర్‌లో ఏకం సనాతన్ భరత్ దళ్ రాజకీయ పార్టీ ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాసన, విధాన, లోక్‌సభ, రాజ్యసభలలో హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించే ప్రజా ప్రతినిధులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ బాద్యత ప్రతి ఒక్కరు తమ భుజ స్కందాలపై వేసుకొని పనిచేయాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ఏకం సనాతన భారత్ రాజకీయ పార్టీని విస్తరింప చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. హిందువుల వికాసం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేసే వారికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజీవ్‌షా, ఉపాధ్యక్షులు నరేంద్రకుమార్ చతుర్వేది, ప్రధన కార్యదర్శి అమృత్ పటేల్, డిప్యూటి సెక్రటరీ నవోదయ కాంత్, కోశాధికారి గీతేష్‌లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మ ఆశీర్వాదం అందించాలి

బేగంపేట ఆగస్టు 13,ప్రభాతవార్త : బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఖార్ఖానాలోని మహంకాళీ దేవాలయాన్ని కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీగణేష్ తో పూజలు నిర్వహింపజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలందరికీ అమ్మ ఆశీర్వాదం అందించాలని కోరారు.ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడే తల్లి మహంకాళీ తల్లి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,రాజు యాదవ్,భాస్కర్‌గౌడ్,భిక్షపతి,మల్లేష్,విష్ణు,రాజుగౌడ్,శరత్,లికేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు : మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి



రహమత్‌నగర్‌లో పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఆగష్టు 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులు కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ప్రజలు ఎపుడు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్.డి.లియాకత్ ఆలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. పెద్దఎత్తున నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్‌లోని ముబారక్ హోటల్ వద్ద నుంచి ప్రారంభమయిన పాదయాత్ర బస్తీలలోని ఇంటింటికి వెళ్ళి ప్రజలందరిని ఆప్యాయతతో పలకరించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. సంజయ్‌నగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బస్తీ వాసులు పివిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడి నుంచి బోరబండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశోక్ ఆధ్వర్యంలో బోరబండలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలనుంచి అనూహ్య స్పందన ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలకు ప్రజలు సమాయత్తంగా ఉన్నారని పివిఆర్ వాళ్ళ కుటుంబంలో ఒకనిగా చూసుకుంటున్నారని అన్నారు.తొందరలో అధికార పార్టీకి చెందిన కొందరు కార్పోరేటర్‌లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అనీ వారి కోసం అహర్నిశలు కృషిచేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కబీర్, వినోద్ కుమార్‌గౌడ్, మహమద్ జావేద్, సికిందర్, ఇబ్రహీం, హారుణ్, ధనవీర్, దూడల రవిగౌడ్, వెంగళరావునగర్ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎర్రగడ్డ అధ్యక్షులు కృష్ణకుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వా పద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ



ముువ్వా పద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: తెలంగాణ సాహితీ, జాషువా సాహిత్య వేదిక, ముువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముువ్వాపద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముువ్వాపద్మావతి రంగయ్య పురస్కారాలను 2021 ఏడాదికి ఖాదర్ మొహియుద్దీన్, 2022 ఏడాదికిగాను ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్‌కు అందించారు. అలాగే ప్రముఖ కవి, రచయిత అవంత్స సోమసుందర్ పురస్కారాన్ని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారికి అందించారు. ఇదే సభలో నవ స్వరాంజలి పురస్కారాలు-2022లను నవ కవులు, రచయితలైన సుంకర గోపాల్, ఎన్.లహరి, గూండ్ల వెంకటనారాయణ, లావణ్య, సైదేశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎస్.విద్యాసాగర్, రూప రుక్మిణీ, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానాలకు అందించారు. అనంతరం అనితరుడు (ముువ్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషకులు)ను ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించగా దృశ్యం(576 మెగా పిక్సెల్) పుస్తకాన్ని కె.శివారెడ్డి, లక్కూరు ఆనంద కన్నడ అనువాదం చేసిన సమాంతర ఛాయలు గ్రంథాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ ఆవిష్కరించారు. కాగా శాంత సుందరి రచించిన హిందీ అనువాధం చేసిన సమాంతర ఛాయలు గ్రంథాలను సాహితీవేత్త నగ్నముని ఆవిష్కరించారు. ఈ సభలో తెలంగాణ ప్రెస్ అకాడమిచైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, ఐవి.రమణరావు, కాత్యాయని విద్మహే, మెర్సీ మార్గరేట్, అనంతోజు మోమనకృష్ణ, అనీల్ డ్యానీ, ఎస్.రఘు, కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కావడి యాత్ర



మచిలేశ్వర స్వామి ఆలయానికి కావడి యాత్రతో వస్తున్న భక్తులకు శీతలపానీయాలు పంపిణీ చేస్తున్న శ్రీహరిహర సేవా సమితి సభ్యులు

నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆదివారం గండిపేట మండలంలోని నార్సింగి, మంచిరేవుల గ్రామాలలో నిర్వహించిన కావడి యాత్ర కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది భక్తులు భగవన్నామ స్మరణం చేస్తూ హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి మంచిరేవులలోని మచిలేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్రగా వచ్చారు. దారి పొడువునా శ్రీహరిహర సేవా సమితి ప్రతినిధులు భక్తులకు శీతల పానీయాలు, పళ్లు పంపిణీ చేశారు. స్వాగత వేదికలు ఏర్పాటు చేసి భక్తి గీతాలను వినిపిస్తూ, భక్తులలో మరింత జోష్‌ను నింపారు. ఉత్తర భారతానికి చెందిన భక్తులు గంగా,యమున,గోదావరి, కృష్ణ, కావేరీ నదుల జలాలతో కావడి యాత్రను నిర్వహించి శివలింగానికి భక్తి,శ్రద్దలతో అభిషేకం చేశారు. ఈ సాంప్రదాయాన్ని గత 16.ఏళ్ల నుంచి నిరాటంకంగా నిర్వహిస్తూ వస్తున్నారు. కావడి యాత్ర అనగానే భక్తులలో ప్రత్యేక ఉత్సాహం వస్తుందని, ఏటేటా ఈ యాత్రలో భక్తజనుల సంఖ్య పెరుగుతూనే ఉండడమే ఇందుకు నిదర్శనం. ఎవరి ధర్మాన్ని వారు ఆచరించడం, భావి తరాలకు అందించడం కోసం ఇలాంటి యాత్రలు, పర్వదినాలు ఉపకరిస్తాయని వయోజనులు తెలిపారు. ప్రజలలో మంచిని పెంచే ఏ పని చేసినా ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిహర సేవా సమితి సభ్యులు విజేందర్‌సింగ్, హేమంత్‌సింగ్, తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, తలారి రమేష్, అరుణ్ కుమార్, అంకం గోపాల్, నరేందర్, మల్లేష్, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ బండకార్తికరెడ్డి

## తార్నాకలో హర్ ఘర్ తిరంగా

తార్నాక, ఆగస్టు 13 ప్రభాతవార్త: ఆజాదీగా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వతంత్ర దినోత్సవం సందర్బంగా ఆదివారం తార్నాకలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మాజీ మేయర్, బిజేపి రాష్ట్ర నాయకురాలు బండ కార్తిక చంద్రారెడ్డి తార్నాకలోని ఆమె నివాసంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్బంగా కార్తిక రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపైన జాతీయ జెండాను ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గోపాల్, బిజేపి డివిజన్ అధ్యక్షులు రాముువర్మ, జిల్లా కార్యదర్శి మల్లి కంటి వీరన్న తధితరులు పాల్గొన్నారు.

## బాస్ సంస్థ సేవలు బేష్

**గవర్నర్ దత్తాత్రేయ**



హర్యానా గవర్నర్ బండారును కలిసిన బాస్ ప్రతినిధులు విజయ్ బాస్కర్, రాకేష్‌లు

అప్జల్‌గంజ్,ఆగస్టు 13ప్రభాతవార్త: వివిధ కారణాలతో తల్లి దండ్రులను కోల్పోయిన అనాథ చిన్నారులను అక్కున్న చేర్చుకుని మరో పక్కా వరద ప్రభావిత బాధిత కుటుంబాలకు బాస్ సంస్ద అండగా నిలవడం గొప్ప విషయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.ఇటివల కాలంలో భారీ కురిసిన వర్షాలకు ములుగు జిల్లాలోని మేడారం,రెడ్డిగూడెంలో వరద వల్ల సర్వసం కోల్పోయిన సుమారు 200 వందల కుటుంబాలకు బాస్ సంస్ద ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందచేసినట్లు తెలిపారు. వంటపాత్రలు,చిన్నారులకు ఆటవస్తువులు, నోట్ పుస్తకాలను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ బాస్కర్,కోశాధికారి మెడిశెట్టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.కాగా ప్రకృతి విపత్తులో సర్వసం కోల్పోయిన వారిని స్వచ్చంద సంస్దలు ముందుకు వచ్చి ఆదుకోవాలని దత్తన్న పిలుపు నిచ్చారు.

## గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటు : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి,ఆగష్టు 13 ప్రభాతవార్త : ప్రజా గాయకుడు,కవి,రచయిత గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాటేదాన్ గణేష్ నగర్ బస్తీ వాసులు ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ చిత్ర పటానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ తెలంగాణ పాటకు ప్రపంచ కీర్తిని తెచ్చారని తెలిపారు. క్రిష్ణ, అమరేష్‌తో పాటు గణేష్ నగర్ బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ముందుకు

**మంత్రి తలసాని**



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను భారీ గజమాలతో సన్మానిస్తున్న బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త,ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌లు

గోషామహాల్, ఆగస్ట 13ప్రభాతవార్త: భారత దేశంలోని ఏ రాష్ట్రంలో జరుగని అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలంగాణ పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. ఆదివారం గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త ఆద్వర్యంలో అశోక్ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరాఠ ఏక్తా మంచ్‌కు చెందిన మరాఠ మహిళలు,యువకులు పెద్ద ఎత్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి బిఆర్ఎస్ కండువాలను కప్పారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 24గంటల పాటు విద్యుత్,ఇంటింటికి మంచినీరు.రైతులకు రైతుబంధుతోపాటు రుణమాఫీ, బిసి బంధు,దళిత బంధు,మైనార్టీలకు రుణాలను అందిస్తున్నటుల తెలిపారు. ప్రతిపక్షాలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు దుయ్యబట్టారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి ఉన్న మూడు స్థానాలు దక్కవన్నారు.కాంగ్రెస్ ఐదు స్థానాలు గల్లంతు అవుతాయని జోస్యం చెప్పారు.అన్నివర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో పాటు పడుతున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకి షోర్‌వ్యాస్,గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.సంతోష్‌గుప్త,బిఆర్ఎస్‌నాయకులు ఉద్యమనేత ఆర్వీమహేందర్‌కుమార్, ఆలపురు షోత్తం,ఎస్.ధన్‌రాజ్,ముత్యాల గోవింద్‌రాజు, కె.శ్రీనివాస్‌గౌడ్, అనిత, వినోద్ యాదవ్, మీసాల క్రాంతి వివిధ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను భారీ గజమాలతో సన్మానించారు.

## కెసిఆర్‌ను ఎప్పటికి గుర్తుంచుకుంటారు



బోరబండ సైట్ 2లో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

యూసుఫ్‌గూడ, ఆగష్టు 13, ప్రభాతవార్త : దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు జీవో అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బోరబండ ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని బోరబండ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఎంతో సహకరించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సైట్ 2 అధ్యక్షులు శివకుమార్ గుప్త, రవితాగూర్, అన్సార్, సంతోష్, సత్తార్ గుల్షానీ, ఎన్ఆర్ఆర్‌పురం సొసైటీ అధ్యక్షులు సత్తార్, సత్తాజీ, యూసుఫ్‌యుద్దీన్, విజయ్‌సింహా, షిరాజ్, ఎమ్‌డి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు రూ.1000కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్**



రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను కలిసిన తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్, మల్లంపేట సతీష్‌మూదిరాజ్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ముదిరాజ్‌లకు రూ.1000కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 25న మాజీ మేయర్ దివంగత కృష్ణస్వామి మూదిరాజ్ జయంతి ఉత్సవాలకు రావాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణకు ఆదివారం ఆహ్వానపత్రాలను అందించారు. పుట్టి యాదగిరి మూదిరాజ్ మాట్లాడుతూ కృష్ణస్వామి మూదిరాజ్ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడంతో పాటు వేడుకలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మూదిరాజ్ కులాన్ని బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ 'ఏ' గ్రూప్‌లోకి మార్చాలని, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. మూదిరాజ్‌లంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. కృష్ణస్వామి జయంతి వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్దఎత్తున మూదిరాజ్‌లంతా తరలిరావాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్రప్రధాన సలహాదారులు తూర్పు రామ్‌చందర్ మూదిరాజ్, ప్రధాన కార్యదర్శి వి.బాలరాజ్ మూదిరాజ్, ఉపాధ్యక్షులు డి.అంజయ్య మూదిరాజ్, మల్లంపేట సతీష్‌మూదిరాజ్, బ్రహ్మాం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## చక చక సాగుతున్న గ్రామపంచాయతీ నిర్మాణం

-సిఎం కెసిఆర్ ద్వారానే గిరిజన ప్రగతి

-ముచ్చటగా మూడోసారి గెలుపు తథ్యం అన్న సర్పంచ్



చాకలిధని గుట్ట తండాలో చక చక సాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు

**నందిగామ ఆగస్టు13,ప్రభాతవార్త :**
రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ హయాంలోనే వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ అన్నారు.ఎన్నో ఎళ్లుగా ఎదురూ చూసిన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి వైపు పరుగులు పట్టించిన ఘనత సిఎం కెసిఆర్కే దక్కుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆశీస్సులతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులు జోరందుకున్నాయి.మా తండాలో మా రాజ్యం కళ నేరవేర్చి ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించిన సిఎం కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.అప్పుడే పుట్టిన పసిపాప మొదలు అరవై ఎళ్లు దాటిన వృద్ధుల వరకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం కారణజన్ముడని అభివర్ణించారు.

## పొడుస్తున్న పొద్దు అస్తమించడం బాధాకరం

-జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ

**నందిగామ ఆగస్టు13,ప్రభాతవార్త :**
ప్రజా గాయకుడు,అణగారిన వారి జీవితాల్లో వెలుగులు నింపిన విప్లవ సూరీడు,ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు,నందిగామ ఎంపిటిసి -2 కొమ్ము కృష్ణ పేర్కొన్నారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలో ప్రజాగాయకుడు గద్దర్‌ను గుర్తు చేస్తూ విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి యువతరాని కి గద్దర్ ఒక ఆదర్శమని కొనియాడారు.ఆ మహానీయుడు ప్రజా గొంతుకై ఎన్నెన్నో పాటలు పాడి ప్రజలను సంఘటితం చేసి అనేక పోరాటాలలో పాల్గొన్ని ప్రజల్లో,విప్లవ చైతన్యం తెచ్చిన మహావీ రుడని అన్నారు. పొడుస్తున్న పొద్దు అస్తమించడం చాలా బాధాకం"మని ఆవేదన వ్యక్తం చేశారు.వారి ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కోరారు. ఎంతో మంది ఆభాగ్యుల జీవితాల్లో దీపమై వెలుగులు నింపి దివికేగిన ఆ పవిత్ర మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.

## దేశం కోసం సమైక్యంగా ఉండాలి



జెండావిష్కరణలో పాల్గొన్న భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 13,(ప్రభాతవార్త):**
దేశ అభ్యున్నతి కోసం అందరు సమైక్యంగా ఉండాలని బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఆజాధికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని తన ఇంటిపై జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి అయిన సంద ర్భంగా ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలమణి, రేఖ, అశ్విని, ,శివ కుమార్,లక్ష్మికాంత్,సాయి,బాలరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరాహగిరి వెంకట భగీరథి బంగారు పతకాన్ని సాధించిన సాయి అమోఘ్



బిడిఎల్ డిఎవి స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న సారా సాయి అమోఘ్

**శంకర్‌పల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:**
కొందరు చిన్న వయసులోనే తమ ప్రతిభా పాటవాలతో ఎంతో మందిని ఆకట్టుకుంటారు. అవార్డులు, పతకాలు సాధిస్తుంటారు. ఇటువంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకే వచ్చాడు సారా సాయి అమోఘ్. బిడిఎల్ డిఏవి స్కూల్లో ఐదవ తరగతి చదువుతు న్న ఈ బాలుడు కవితల పోటీల్లో తనదైన ప్రతిభను ప్రదర్శించా డు. తన కవితల ద్వారా అందరిని మెప్పించి వరాహగిరి వెంకట భగీరధి బంగారు పతకాన్ని సాధించాడు. అంతేకాకుండా డిప్లమా డిస్టంక్షన్ కూడా అందుకున్నాడు. భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మద్దతుతో హైదరాబాద్‌కు చెందిన యంగ్ ఎన్వాయిస్ ఇంట ర్నేషనల్ సంస్థ ఆదివారం నాడు సంస్కృతి రూరల్ ఆర్ట్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జేఎన్ఎఫ్ఏయు వైస్ చాన్సలర్ ప్రొ.డాక్టర్ కవిత దర్యాని రావ్ చేతుల మీదుగా పతకాన్ని అమోఘ్ అందుకున్నాడు. చిన్న వయస్సులో ఈ పతకం సాధించడం, డిప్లమా డిస్టింక్షన్ అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, తదితరులు అభినందనలతో అమోఘ్‌ను ముంచెత్తుతున్నారు.

## బాధిత కుటుంబానికి పూర్వవిద్యార్థుల చేయూత

**శామీర్‌పేట, ఆగస్టు 13, ప్రభాతవార్త :**
గత నెల రోజుల క్రితం గుండె నొప్పితో బాధపడుతూ మృతిచెందిన తోటి పూర్వ విద్యార్థి ఎం.మహేశ్ బాధిత కుటుంబానికి నాటి పూర్వ తోటి విద్యార్థులుగ ఆర్థిక సహాయంను అందజేశారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగ తోటి పూర్వ విద్యార్థులు 73,100రూపాయలు అందజేశారు. దీనికి సహకరిం చిన ప్రతి ఒక్కరికి తోటి విద్యార్థులకు వారు దన్యవాదాలు తెలియజేశారు.



గుండె నొప్పితో బాధపడుతు మృతిచెందిన తోటి విద్యార్థి మహేశ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాటి తోటి విద్యార్థులు



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న బూచినెల్లి నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన బూచినెల్లి నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండలంలోని బూచినెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామ అధ్యక్షులు గోవింద్‌రెడ్డిలు తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన ఆయా పార్టీల నాయకులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన మహేష్ (వార్డు సభ్యులు), దశరథ్, నర్సింలు, మల్లికార్జున్, శివకుమార్, ఆంజనేయులు, వెంకట్, మహేష్, మనోజ్, వీరన్న, నరేష్, సాయికుమార్, శ్రీకాంత్, అశోక్, పాండు, వీరేందర్, ప్రశాంత్, హేమంత్, గోపాల్, గాలెప్ప, శివరాజ్, సుధాకర్, రాజు, సుందర్, శంకరమ్మ, సుదర్శన్, రాజేశ్వర్, ప్రవీణ్, గౌతం, సాగర్, మాణిక్, దేవదాస్, దినేష్, నవీన్, దన్ను తదితరులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రత్యేకంగా అభినందించి పార్టీకి స్వాగతం పలికారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడతో ఆలయ పరిసరాల్లో అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఒడి బియ్యం నింపి ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, పాలక మండలి సభ్యులు వెంకటేశం, మనోహర్, యాదగౌడ్, సాయిలు, పెంటయ్య, నాగభూషణం, మోహన్‌రావు, చక్రపాణి, ఆలయ ఇఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

## స్నేహితుడి కుటంబానికి పూర్వ విద్యార్థుల అండ

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల ఆనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయిన విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసి తామున్నాం అని భరోసా కల్పించారు. 1997-98 విద్యా సంవత్స రంలో 10వ తరగతిలో కలిసి చదువుకున్న రమేష్ తిరిగిరాని లోకాలకు చేరిపోవడం బాధగా ఉందని పూర్వ విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు. పూర్వ విద్యా ర్థులు రమేష్ భార్య చంద్రమ్మకు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా మేముంటాం అని ధైర్యం నూరిపోశారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు విజయ్‌కుమార్, లింగం, అంజిరెడ్డి, సీతారాం, రవికుమార్, చంద్రకాంత్, విఠల్‌రెడ్డి, భాను ప్రకాశ్, సంగన్న, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంధు చెక్కులు అందించిన కార్పోరేటర్



బిసి బంధు చెక్కులను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బిసి కులవృత్తుల వారికి ఆదివారం స్థానిక కార్పోరేటర్ పుష్పనగేష్ బిసి బంధు చెక్కులను పంపిణి చేశారు. ఆదివారం డివిజన్ పరిధిలోని సండే మార్కెటలోని కార్పోరేటర్ కార్యాలయంతో పాటు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి బందు మంజూరు అయిన వారికి చెక్కులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలూరి గోవింద్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, నాయకులు గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేశ్, మంగలి మాణయ్య, మంగలి జగన్, చాకలి సాయి కిరణ్, వడ్ల శ్రీను, వడ్ల ఉదయ్‌కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగ బైక్ ర్యాలీ



బిజెపి ఆధ్వర్యంలో సాగిన తిరంగ బైక్ ర్యాలీ దృశ్యం

**నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త:** మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో బాగంగా ఆదివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ ని ప్రారంభించారు.ఈ మేరకు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమంలో తిరంగ బైక్ ర్యాలీని ప్రారంభించి నర్సాపూర్ పట్టణంలోని అన్ని వీధుల గుండా ప్రధాన రోడ్డుల మీదుగా సాగింది. ఈ తిరంగ బైక్ ర్యాలీలో బిజెపి జిందాబాద్ ,ప్రదాన మంత్రి నరెంద్ర మోడి జిందాబాద్ అంటు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మెరళీయాదవ్, బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్,సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి నర్సాపూర్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**చిన్నశంకరంపేట,ఆగస్టు 13, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భాగ్యనగరంలోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. ఆదివారం నాడు ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గోనేందకు కాంగ్రెస్ శ్రేణులు అశోక్ ఆధ్వర్యంలో మండలం నుండి బారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆఫీస్ మోల్ సబ్ ఓయ్, జేఏసీ నాయకులు మోహన్ నాయక్, రవిచంద్, నరేష్ నాయక్,సర్వన్ నాయక్, చందర్ నాయక్,విఠల్ నాయక్, గౌతం నాయక్ తదితరులు పాల్గోన్నారు.





ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిలను కలిసిన నియోజకవర్గ రేషన్ డీలర్లు

## ఎమ్మెల్యేను, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన రేషన్ డీలర్లు

**నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమీషన్ పెంచినందుకు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ని ఆదివారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్ అధ్వర్యంలో మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అదేవిదంగా రేషన్ డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డబుల్ కమీషన్ పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు ప్రభాకర్,శివ్వంపేట మండల అధ్యక్షులు పాపయ్య చారి, నర్సాపూర్ మండల అధ్యక్షులు నర్సింలు, కౌడిపల్లి మండల అధ్యక్షులు శంకరయ్య,చిలిపిచెడ్ మండల అధ్యక్షులు అంతాగౌడ్, హత్నూర మండల అధ్యక్షులు మల్లేషం తో పాటు రేషన్ డీలర్ల సంఘం నాయకులు పెంటాగౌడ్, చిన్ననర్సింలు,సుధాకర్, ధన్‌రాజ్,సిద్దిరాములు, ఏగొండ, రవిగౌడ్, నియోజకవర్గ రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్



సిసి రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా, దావూద్ తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డుల్లో ఆ వార్డు కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా మరియు బిఆర్ఎస్ నాయకులు దావూద్ లు సిసి రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంబించారు.ఈ మేరకు ఈ 3 వవార్డులోని వాటర్ ప్లాంట్ ప్రేమ్ ఇంటి నుండి రెహమాన్ ఇంటి వరకు గల రోడ్డును సిసి రోడ్ల నిర్మాణం చేపట్టగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను కూడ చేపడుతున్నారు. ఈసందర్బంగా వారు ఈ పనులను పూజలు చేసి ప్రారంబించడం జరిగింది. ఈ సందర్బంగా వార్డు కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా మాట్లాడుతూ తన వార్డులో మురికి కాలువల నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణాలు చేసినట్లు తెలిపారు. ఈ వార్డులో పరిసరాల పరిశుభ్రతను ఎప్పడి కప్పుడు శుభ్రం చేసున్నామని తెలిపారు. ఈ ప్రారంబించిన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను వెంటనే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్ డిఈ రాధికాలక్ష్మి, ఏఈ స్వామి దాస్, కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా, బిఆర్ఎస్ నాయకులు దావూద్, ఇద్రిస్‌ఖాన్, అయ్యూబ్‌ఖాన్, గంగరాం, మూర్తి, మల్లారెడ్డి,జాన్, ప్రేమ్‌సాగర్,అహ్మద్, యాకూబ్, సల్ల మురళీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జలహనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం



ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అన్నదాతలు తదితరులు

**నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, ఆగస్టు 13.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోఅధిక శ్రావణమాసం 4 వ శనివారం పురస్కరించుకొనిశ్రీ జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను.సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు నరేశ్‌చౌదరి, సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతిల చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు నరేశ్‌చౌదరి, సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతిల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆల య పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,హనుమాన్ దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ గురుస్వామి, గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, అన్నదాతలు నరేశ్‌చౌదరి,సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతి, గ్రామ పెద్దలు బిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు

**నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త:** మేరి మాతి మేరీ దేశ కార్యక్రమంలో బాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో బివిఆర్ఐటి కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈవెంట్ ను భారత ప్రభుత్వం పారామిలిటరీ 1988 బ్యాచ్ చెందిన బి.సంగమేశ్వర్,రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ సొలిడర్ మోహన్ రెడ్డి లు ప్రారంబించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కీర్తించడం ద్వార ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు విధ్యార్థులను ప్రేరెపించారు.నూతన ఆవిష్కరణలు, పేద వారికి సహాయం చేయడం ద్వార ఎల్లప్పుడు సమాజానికి మరియు దేశానికి పేవ చేయాలని విధ్యార్థులకు ఉద్భోదించారు.ఈ సందర్బంగా బివిఆర్ఐటి కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబె ఈ కార్యక్రమానికి శుబాకాంక్షలు తెలిపారు.అనంతరం దేశానికిఅవిశ్రాంతగా మరియు నిస్వార్థంగా సేవ చేసినందుకు భారత ప్రభుత్వం పారామిలిటరీ 1988 బ్యాచ్ చెందిన బి.సంగమేశ్వర్,రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ సొలిడర్ మోహన్‌రెడ్డి లను అభినందించారు.పంచప్రాణ్ ప్రతిజ్ఞ యువతను సాంకేతిక విధ్యార్థులను బారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా చూడటానికి మరింత సున్నితత్వం కలిగిస్తుందని వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డిజిఎం బాపిరాజు,ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ ప్రమోద్‌కుమార్, ఎం.రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నరు.

## దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి

-ఎస్ఐ రవిగౌడ్

**దోమ.ఆగష్టు 13 ప్రభాతవార్త :**
తెలంగాణాలో ఇటివల చెడ్డి దొంగల గ్యాంగ్ ముఠా కదలికలు పెరిగాయని సమాచారం అందిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.గ్రామాల్లో పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే నేరుగా పోలిసులకు,లేదా 100 కాల్ సెంటర్‌కు సమాచారం అందించాలని సూచించారు.ఇతర గ్రామాలకు వెళ్ళేవారు ఇంటికి తాళాలు వేసి పోలి సులకు,పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరిగిన వారి మాయమాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉం డాలని తెలిపారు.

## ఏయూలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై వర్క్‌షాప్



ఏయూలో బడ్జెట్‌రాణి కార్యశాలలో పాల్గొన్న యుగాంతర్ సీఈఓ తేజస్విని, భోధనేతర మహిళా ఉద్యోగులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 13, ప్రభాతవార్త:**
మహిళల అభివృద్ధికి ఆర్థిక ప్రణాళిక అవసరమని గుగాంతర్ సంస్థ సీఈఓ తేజసి ్వని అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆదివారం బడ్జెట్‌రాణి పేరుతో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై ఒకరోజు వర్క్షాపు నిర్వహించారు. మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో యుగాంతర్ అనే ఎన్‌జిఓ సహకారంతో ఏయూలోని బోధనేతర మహిళా ఉద్యోగులకు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలనే అవగాహన కోసం కార్యశాల ఏర్పాటు చేశారు. తేజస్విని మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలు, ఆర్థిక అత్యవసర పరిస్థితుల కోసం పాటించాల్సిన బడ్జెట్, పొదుపు ప్రాముఖ్యను తెలియజేశారు. ఆదాయం, ఖర్చుల మూలాలను జాబితా చేయడం వంటి వ్యాయామాల ద్వారా పాల్గొనే వారికి ఆర్థిక ప్రణాళిక అవశ్యకతపై అవగాహన కల్పించారు. జీరో బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతా, ఆర్థిక సంస్థల నుంచి ఋణాల వంటి వివిధ పథకాలపై ఇంటరాక్టివ్ గేమ్‌ల ద్వారా పాల్గొనే వారికి వివరించారు. వృద్ధాప్య అవసరాల కోసం ఆధునాతన ప్రణాళిక అవసరమని ప్రొఫెసర్ పిఎస్ఎస్ మూర్తి చెప్పారు. మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి డాక్టర్ విష్ణువందన, అడ్వాన్స్‌డ్ ప్లానింగ్‌లో ఏ్పచ్చ, సౌకర్యాన్ని నిర్ధారించడంలో పెరగిన ఆర్థిక అక్షరాస్యత ప్రయోజనాలను పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన జై భీమ్ నాయకులు

**పుల్కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండలంలోని మంతూర్ గ్రామానికి చెందిన జై భీమ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులకు ఆదివారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. బిఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులపై బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జై భీమ్ యూత్ అధ్యక్షులు యాదయ్య, ఉపాధ్యక్షులు మొగులయ్య, సభ్యులు లక్ష్మణ్, అంబయ్య, కేశయ్య, నవీన్, శ్రీధర్, నందు, నాగరాజు, నరేష్, శివ, అరవింద్, అరుణ్ తదితరులు చేరినట్లు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణయ్య, దినేశ్ నాయక్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు నర్సింలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అధిక శ్రావణ మాసం భజనలు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో ఆంజనేయస్వామి వారి ఆలయంలో అధిక శ్రావణ మాసం ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని భక్తులు భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాశీవిశ్వేశ్వర భజన మండలి ఆధర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి మాసంలో వచ్చే ఏకాదశి పర్వదినం రోజున ఆలయంలో భజనలు చేస్తూ ఉండటం గ్రామంలో ఆనవాయితీగా వస్తోందని భజన మండలి బాధ్యులు పేర్కొన్నారు.

## చౌటకూరులో ఇంటింటికి 4 మొక్కలు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో హరిహారం కార్యక్రమాన్ని పురష్కరించుకుని గ్రామంలోని ఆదివారం ఇంటింటికి 4 మొక్కల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సందీప్ గౌడ్‌లు ఇంటింటికి తిరిగాడుతూ మొక్కలు అందించి ఇంటి వాసులకు తగు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటితే గ్రామం పచ్చదనంతో కళకళ లాడుతుందని, చెట్లు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని కాబట్టి గ్రామం ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటూ చెట్లుగా ఎదిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు బాలరాజ్, దుర్గయ్య, మాణెమ్మ, లక్ష్మయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ

-2లక్షలతో 350 మందికి బూట్లు, పైతాపులు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తన సంపాదనలో 20 శాతం గ్రామాభివృద్ధికై సంక్షేమ కార్యక్రమాల అమలుకు వినియోగించనున్నట్లు ట్రస్ట్ అధినేత ప్కారల రాంరెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న 350 మంది విద్యార్థులకు గ్రామ పంచాయితీ ఆవరణలో మంజుల రాంరెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు, పైతాపులను అందచేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మంజుల రాంరెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని తన సంపాదనలో 20 శాతం విద్యార్థులను ప్రోత్సాహించేందుకు సహకారం అందిస్తానన్నారు. గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ కంచె, గ్రామానికి వైకుంఠ రథం, రిఫ్రిజిరేటర్ సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన నిరుపేదలు తిరిగిరాని లోకాలకు చేరిపోతే దహన సంస్కారాలకు 10వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సార రాములు, ఆకుల బాలరాజు, చెన్నయ్య, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన బంధు వెంటనే అమలు చేయాలి

-గిరిజన మోర్చ మండల అధ్యక్షులు అనిల్‌నాయక్

**అక్కన్నపేట,ఆగస్టు13,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చన హామీ మేరకు గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని గిరిజన మోర్చ మండల అధ్యక్షులు బానోతు అనిల్‌నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, బిసిబంధు అమలు చేస్తూ గిరిజనులను విస్మరిస్తోందన్నారు. గిరిజన బంధు అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి సంవత్సరంగ గడుస్తున్నా ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయడం లేదో సమాదానం చెప్పాలన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు వెంటనే గిరిజన బంధును అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆ ందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిమోర్చ ప్రధాన కార్యదర్శి లావుడ్య రైనానాయక్,వీరన్ననాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్ మల్లారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**మేడ్చల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కృషి వల్లే కంటోన్మెంట్‌లోని ఆర్మీ భూముల సమస్య తీరి 44వ జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ మెట్రో రైల్ ఏర్పాటుకు అడ్డంకి తొలగిందని సంతోషం వ్యక్తం చేస్తూ మేడ్చల్ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిల చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వైపు వచ్చే 44వ జాతీయ రహదారిలో ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు తొలగించేందకు కృషి చేశారని అన్నారు. సమస్యను పరిష్కరించేందుకు గాను సీఎంతో పాటు మంత్రులు కంటోన్మెంట్‌లోని ఆర్మీ భూములను తీసుకునేందుకు కేంద్రంతో చర్చలు జరిపి ఒప్పించడంలో సఫలులయ్యారని తెలిపారు. ఆర్మీ భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో 44వ జాతీయ రహదారిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించిందని, ప్రభుత్వం చేపడుతున్న డబుల్ డెక్కర్ మెట్రోరైల్ ఏర్పాటు చేయుటకు సుముకుత లభించందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విష్ణుచారీ, నర్సింహారెడ్డి, ఈశ్వరయ్య, సత్యనారాయణ, లాయక్ అలీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో సీఎం కేసీఆర్, మంత్రులు కేసీఆర్, మల్లారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

# మేడ్చల్‌లో బిజెపి నాయకుల తిరంగ ర్యాలీ


మేడ్చల్‌లో తిరంగా ర్యాలీ నిర్వహించిన బిజెపి నేతలు

**మేడ్చల్, ఆగస్టు 13. ప్రభాతవార్త :**
ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం మేడ్చల్‌లో బిజెపి నాయకులు స్థానిక ప్రభుత్వ ఐటిఐ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు తిరంగ ర్యాలీ నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కొరకు ప్రాణత్యాగం చేసిన మహానీయుల చరిత్ర బావి తరాలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు తెలిపారు. బావి తరాల కోసం ప్రాణాలను పణంగా పెట్టి దేశం కోసం కొట్లాడిని మహానీయులు ఆశయాలకు అనుగుణంగా నడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు తిరుమలరెడ్డి, విజయ్ కుమార్, ప్రభాకర్‌రెడ్డి, జగన్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, ప్రేమ్‌దాస్, శ్రీనివాస్‌గౌడ్, హంస కృష్ణగౌడ్, హేమలతరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, హరిబాబురెడ్డి, శ్రీనివస్ ముదిరాజ్, ఈశ్వర్, బాలకృష్ణ, వంశీ విజయ్, అర్జున్, రాఘవరెడ్డి, ఆనంద్, కేశవరెడ్డి, భరత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి రేకుల షెడ్డు ఏర్పాటుకు ఎస్‌వైఆర్ ట్రస్టు విరాళం


పోచారం మున్సిపల్ 18 వ వార్డులో గుడికి రెండు లక్షలకు పైగా విరాళంతో రేకుల షెడ్డు ఏర్పాటు చేయించి ప్రారంభించిన ఎస్‌వైఆర్ ట్రస్టు చైర్మన్ యాదిరెడ్డి.


**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చైర్మన్ యాదిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో ఆదివారం దాదాపు రెండు లక్షల పదివేల రూపాయలతో మల్లిఖార్జున వడ్డెర సంఘం వద్ద గ్రామ దేవత గుడికి షెడ్డు నిర్మాణంతో రంగులు వేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీవాసులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. తమ పౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, స్థానిక నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల కొండల్ రెడ్డి, సామల శ్రీనివాస్, బద్దం నర్సింహా రెడ్డి, నెల్లుట్ల సత్యనారాయణ, ఆకిటి సుధీర్ రెడ్డి, గుండె స్వామి, జి. బాలయ్య, వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి పోచయ్య, సభ్యులు డేవిడ్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణం


కొర్రెములలో నిర్మాణంలో ఉన్న మహంకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పరిశీలిస్తున్న పంచాయతీ సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామంలో దాదాపు 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పనులను ఆదివారం స్థానిక పంచాయతి సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో పాటు దాతల సహకారంతో గుడి నిర్మాణపనులు సాగుతున్నట్లు వారు పేర్కొన్నారు. అతి తొందరలోనే గుడి నిర్మాణం పూర్తి కానున్నట్లు తెలిపారు. గుడి అభివృద్ధి పనులను పరిశీలించిన వారిలో వార్డు సభ్యులు యెరుకల దుర్గ రాజు గౌడ్, గుమ్మడవెల్లి బాస్కర్, పర్నాటి బాబు, జువ్వస్వామి స్థానిక నాయకులు కట్ట నగేశ్ గౌడ్, కోళ్ల యాదగిరి, మాటూరి రవికుమార్, వంగాల సురేందర్ రెడ్డి, జి.మన్యం తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**చౌడాపూర్ ఆగస్టు13, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బంగ్రంపల్లి గ్రామంలో అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వడ్డే బాలయ్య భార్య జమ్ములమ్మ మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకులచే బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, జంగయ్య, ఆంజనేయులు, రమేష్ యాదవ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో....**
మండల పరిధిలోని పుర్షంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎర్రం భీమయ్య అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన అనుచరులతో అంత్యక్రియల ఖర్చుల కోసం 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బ్రహ్మానంద రెడ్డి, బోయిన వెంకయ్య, హనుమయ్య, రాజు, ఎర్రం సాయన్న, మరికల్ కుమ్మరి నీలం పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగాలకు ఎంపిక అభ్యర్థులకు సన్మానం


సన్మానిస్తున్న కురుమ సంఘం సభ్యులు

**షాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎస్సైలకు సన్మానం చేయడం జరిగింది. నూతన ఎస్సైలు ఎంకమ్మగూడ గ్రామానికి చెందిన జీవాల రాజేందర్, బోడంపహాడ్‌కు చెందని మిర్యాల మల్లేష్‌కు కురుమ సంఘం తరపున సన్మానం చేశారు. కురుమల ముద్దుబిడ్డలు ఎస్సై సాధించినందుకు కురుమ సంఘం తరపున షాబాద్ మండలంలోని ఆన్‌మోల్ గార్డెన్‌లో ప్రత్యేక ధన్యవాదాల సన్మానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, కురుమ సంఘం అధ్యక్షులు మద్దూరి పాండు, ఉపాధ్యక్షులు కారు చిన్నయ్య, సలహాదారులు ఒగ్గు రాజు, మాజీ అధ్యక్షులు కాట్న సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మీసాల వెంకటయ్య, కార్యదర్శి సిద్దాపురం శివ, దామర్లపల్లి సర్పంచ్ లింగం, సర్పంచ్ వెంకటేష్, యూత్ అధ్యక్షులు కూతురు మహేందర్, ఉపాధ్యక్షులు వీరంపల్లి యాదయ్య, బర్క శ్రీశైలం, సల హాదారులు బర్క సాయిలు, బర్క నరేందర్, మల్లేష్, రమేష్, నర్సింలు ఉన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు: సీఐ

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ర్యాగింగ్‌తో విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కల్గుతుందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని మేఘ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగష్టు 12 నుంచి యాంటీ ర్యాగింగ్‌డే గాను ఆగష్టు 12 నుంచి 18 వరకు యాంటీ ర్యాగింగ్ వీక్‌గాను పాటించాలని యుజీసీ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ర్యాగింగ్ చేస్తే కలిగే నష్టాలు, ర్యాగింగ్‌కు గురైన వారు పడే మానసిక వేదనపై ర్యాగింగ్ చేసిన వారిపైనన వేసే శిక్షలపై వివరించారు. సైబర్ స్టాకింగ్, సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై సీఐ విద్యార్థినులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎస్ఐ అశోక్, ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాల్, వైఎస్ ప్రిన్సిపాల్ బి.సాయివెంకటకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన రక్షితరెడ్డి


ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై ఉద్యోగం సాధించిన రక్షితరెడ్డి

**దౌల్తాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన రక్షితరెడ్డి ఇటీవలే విడుదలైన ఎస్సై పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. దీంతో ఆదివారం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సై ఉద్యోగం సాధించిన రక్షితరెడ్డి మున్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమెను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆసుపత్రుల్లో చికిత్సకు సహాయం అందుతుందని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్


ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

సాయిరాంనగర్‌కాలనీలో ఆదివారం బాధితునికి చికిత్స నిమిత్తం ఎల్ఓసీ అందజేశారు. కాలనీకి చెందిన పి.జగదీష్ కుమారుడు శ్రీధర్‌కి వెన్నపూస శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ధారించగా అవసరమైన చికిత్స కోసం ఎల్ఓసీ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంత్రి మల్లారెడ్డి ద్వారా సీఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షలు మంజూరు కాగా సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ చేతుల మీదుగా ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. నాయకులు చెట్టి రాముగౌడ్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో కళ్లుతిరిగి పడిపోయిన ఒగుర్తుతెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈనెల 4న రాత్రి 10 గంటల సమయంలో ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ సమీపంలో ఒగుర్తుతెలియని వృద్ధుడు కళ్లు తిరిగి కింద పడిపోయాడని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే చేరుకొని ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 5 గంటలకు మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాల నుంచి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం వచ్చింది. మృతదేహం మార్చురీలో భద్రపరిచామని మృతుని వివరాలు తెలిసిన వారు ఘట్‌కేసర్ పోలీసులను సెల్: 8712662178, 8712580132లకు సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-పూడూరు మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో**
**-జిల్లా డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం**


పూడూరు మండలం మన్నెగూడ జేకే ఫంక్షన్ హాలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు. ఆగష్టు 13, ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జేకే ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, ఎన్కెపల్లి ఎంపిటిసి సురేందర్ అధ్యక్షతన మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి 9 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం, నిరుపేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు, మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏఐసిసి అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ.2 లక్షల కుణమాఫీ, పేదలకు రూ.5లక్షలతో ఇళ్లను నిర్మిచి ఇస్తామని, నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కారణభూతమైన ధరణి పోర్టల్‌ను రద్దుచేస్తామని, రైతుబంధు పేరుమార్చి ఇందిరమ్మ భరోసాగా నామకరణం చేస్తామన్నారు. పేదలకు పంచిన అసైన్‌మెంట్ భూములను రైతుల అవసరాలకోసం అమ్ముకునే విధంగా నిబంధనలు సవరిస్తామని వివరించారు. ఇంటిలో ఒక్కరికే వస్తున్న వృద్ధాప్య పింఛన్‌ను భార్య, భర్తలు ఇద్దరికి వచ్చే విధంచగా చూస్తామని హామీ ఇచ్చారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పూడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీవైపు ఆకర్శితులయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శకీల్, మండల పార్టీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అబ్జల్. సల్లావుద్దీన్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా ఏఎన్‌ఎంల నిరసన


కొడంగల్‌లో మొకాళ్ళపై కూర్చొని నిరసన తెలుపుతున్న రెండవ ఏఎన్ఎంలు

**కొడంగల్, అగష్టు 13ప్రభాతవార్త :**
వైద్య ఆరోగ్య శాఖ–కాంట్రాక్ట్ ఎంపిహెచ్ఎ(ఎఫ్)లను రెగ్యూలర్ చేయడంతో పాటు నోటిఫికేషన్2/2023 క్యాన్సిల్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలని రెండో ఎఎన్ఎంలు వినూత్న తీరులో నిరసన తెలిపారు. ఆదివారం 2వ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలంటూ స్థానిక వడ్డర్‌గల్లీలోని గాంధీ విగ్రహం ముందు మొకాల్లపై కూర్చొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు బొంకూర్ అనురాధ, తిరుపతమ్మ, అనిత, సులోచన తదితరులు మాట్లాడుతు నోటిఫికేషన్ నెం.02/2023ను క్యానిల్ చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపిహెచ్ఎ(ఫిమేల్)ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరారు. 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం(బేసిక్) రూ.31.040లతో పాటు డీఏ.హెచ్ఆర్ఏ ఇతరాత్ర అలవెన్సులు అందిస్తు పెండింగ్ ఎరియర్స్ వెంటనే అందించాలన్నారు. అలాగే వ్యాక్సిన్ అలవెన్స్ రూ.500, యూనిఫాం అలవెన్సులు రూ.2500 అందించాలన్నారు. 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. నైట్ డ్యూటీ, ఓపీ డ్యూటీలు రద్దు చేయడంతో పాటు బదిలీకి అవకాశం కల్పించాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించడంతో పాటు ఫీల్డ్ డ్యూటీ చేస్తున్నందున ఎఫ్.టీ.ఏ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయమాల, అనంతలక్ష్మీ, అనురాధ, శ్రీలతా, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి సంఘటితం కావాలి

**-సాంస్కృతి, సాంప్రదాయాలను వృద్ధి చేయాలి**
**-వీరశైవ మహేశ్వం సమాజం ఎన్నికల కన్వీనర్ అమర్‌లింగస్వామి**

**కొడంగల్, అగష్టు 13ప్రభాతవార్త**
వీరశైవ మహేశ్వర(జంగం) సమాజం బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని సమాజం నారాయణపేట జిల్లా ఎన్నికల కన్వీనర్ అమర్‌లింగస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రాజశేఖర్‌లు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని కోస్గీ పంచాక్షరీ గార్డెన్‌లో నియోజకవర్గ వీరశైవ మహేశ్వర(జంగం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలోని అర్చకులు, పురోహితులు గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులకు ప్రశాంత వాతావరణం కలిగించేలా కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమాజ సభ్యులు ఒకరికొకరు సహయ సహకారాలు అందించుకుంటూ అభివృద్ధి సాధించేలా సంఘటితంగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అద్యక్షులుగా ఆర్.మల్లికార్జునస్వామి, అద్యక్షులుగా ఎం.హంపయ్యస్వామి(కోస్గీ)ప్రధాన కార్యదర్శిగా ఎం.వీరణ్ణస్వామి(దౌల్తాబాద్)ఉపాద్యక్షులుగా వినయ్‌కుమార్ స్వామి (చిల్‌ముల్‌మైలారం)సహయ కార్యదర్శిగా విజయ్‌కుమార్(మద్దూర్) కోశాధికారిగా శ్రీశైలం(కొడంగల్), ప్రచార కార్యదర్శిగా రాచయ్య(కోడంగల్)లతో పాటు సలహదారులుగా శివకుమార్, ఎం.జగదీశ్వర్, ఎం.స్వయం ప్రకాష్, శాంతుకుమార్, శశిధర్‌స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న కన్వీనర్ తదితరులు

# సేవే నా లక్ష్యం... గమ్యం

**- పాలమూరు ట్రస్టు చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**
**- రాఖీ రక్షలో భాగంగా మహిళలకు పంచిన చీరాలను తగులబెట్టడం సిగ్గుచేటు**
**- అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి**


మీ బతుకమ్మ చీరులు చూడండి.. మా ట్రస్టు చీరలు చూడండి అంటూ మీడియాకు వివరిస్తున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 13, (ప్రభాతవార్త) :**
మా పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజల మేలు కోసం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా అది అనూహ్యంగా దూసుకుపోతుందని, ఇదీ నచ్చని బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని పాలమూరు ట్రస్టు చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అధికార బీఆర్ఎస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాఖీ పండగ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తం మహిళలకు విష్ణు అన్న రాఖీ కానుకగా చీరలను పంపిణీ చేయడం జరుగుతుంటే అధికార పార్టీ నాయకులకు ఎందుకు అంత కడుపు మంట అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధికార పార్టీ ఆగడాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం... గమ్యం.. దానిని ఆపే తరం, దమ్ము ఎవరీ లేదని, చిల్లర మల్లర రాజకీయాలు చేయడం మానేసి ప్రజలకు సేవ చేయడం నేర్చుకోవాలని ఆయన అధికార పార్టీ నాయకులకు చురకలు అంటించారు. రాఖీ పండగను పురస్కరించుకొని పాలమూరు ట్రస్టు ఆధ్వర్యంలో ఎంతో మంది మహిళలకు చిరు కానుకగా చీరలను పంపిణీ చేస్తున్నామని, అందులో భాగంగా చౌదరిగూడ మండలంలోని జిల్లెడు, గాలిగూడెం, తుంపల్లి, చౌదరిగూడ తదితర గ్రామాల్లో చీరలు, పసుపు, కుంకుమ, రాకీలను అందజేస్తున్నామని ఆయన వివరించారు. అయితే తుంపల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఓ మహిళను రెచ్చగొట్టించి కావాలని చీరను పసుపు కుంకుమాలను దగ్ధం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పల్లెల్లో నిద్రిస్తున్న తమపై రాత్రివేళల్లో ఆయా గ్రామాల్లో కొందరు రాళ్లు విసిరి ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారి ఆగడాలకు అంతు లేకుండాపోయిందని ఇక సహిస్తూ కూర్చోబోమాని మా సహనానికి సహితం హద్దు ఉంటుందని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పాలమూరు ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టే సేవ కార్యక్రమాల ద్వార తమకు, బీజేపీ పార్టీకి అంతులేని విధంగా పేరుప్రఖ్యాతులు వస్తున్నాయని ఓర్వాలేని అధికార పార్టీ నాయకులు ఇలా చేస్తున్నారని, మహిళలను రెచ్చగొట్టి తమను అప్రతిష్టపాలు చేసే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు చీరలు, పసుపు, కుంకుమలు, రాఖీలు ప్రతీకగా నిలుస్తాయని అలాంటి వాటిని అగ్నికి ఆహుతి చేస్తూ గ్రామాల్లోని మహిళలను భయభ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే నాయకులు మీకు చేతనైతే ప్రజలకు, మహిళలకు మంచి చేయడానికి ప్రయత్నం చేయాలని ఆయన హితవుపలికారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు విజయభాస్కర్ చారి, కురుమయ్య పట్టణ అధ్యక్షుడు ఋషికేష్, ఆకుల ప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింహ్మాయాదవ్, లష్కర్ నాయక్, మల్చలం మురళీ, వంశీకృష్ణ, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, సుభాష్‌రెడ్డి, రమణ నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు, వేణుగోపాల్, చంద్రశేఖర్ ఉన్నారు.

# మంతన్‌గౌరెల్లిలో ఘనంగా సీత్లా పండుగ


మంతన్‌గౌరెల్లిలో సీత్లా భవాని పండుగలో పాల్గొన్న ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

**యాచారం, ఆగస్టు 13 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామంలో ఆదివారం గిరిజనుల ప్రధాన పండుగ సీత్లా పండుగను ఘనంగా భక్తిశ్రద్దలతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఎంపిటిసి కర్ర జ్యోతి అరవింద్‌నాయక్ పాల్గొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీత్లా పండుగ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నామన్నారు. ప్రకృతిని ఆరాధ్యంగా పూజించే గిరిజనులకు సీత్లా పండుగ ఎంతో పవిత్రమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఎంఆర్

**దోమఆగష్టు 13 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బడెంపల్లి గ్రామంలో పాశం రఘువీరారెడ్డి తల్లి ఇటివలె అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఎంఆర్ పౌం డేషన్ చైర్మెన్, డిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదివారం మృతురాలి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఘువీరారెడ్డి తల్లిని కోల్పోవడం బాదాకరమని వారి ఆత్మకు శాంతి కలుగాలని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సినియర్‌నాయకులు దామెదర్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మాజి సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి